ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -295 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 27 జనవరి 2025



# బ్రాండ్ ఏపీ తో పురోగతి వైపు..

- వైకాపా హయాంలో అంతా విధ్వంసం
- అందుకే ప్రజలు ఎన్డీయే పాలనను కోరుకున్నారు.
- 2047 నాటికి రూ.305 లక్షల కోట్లకు రాష్ట్ర ఆర్థికవ్యవస్థ
- గణతంత్ర దినోత్సవంలోగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- ఏపీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ..
- విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ నజీర్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న
- సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. మిగతాది 2లో...

# ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు

- జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం
- జనసైనికులకు, వీరమహిళలకు పవన్ బహిరంగ లేఖ
- అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని సూచన



**జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు కీలక సందేశం అందించారు. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం... అంటూ బహిరంగ లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై ప్రజలు విసుగుచెందారని పవన్ పేర్కొన్నారు. "అభివృద్ధికి తావులేకుండా చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గామిగతాది 2లో...

## త్వరలో పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు


2లో

గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి రాష్ట్ర వ్యాప్తంగా 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్న మంత్రి ఫిబ్రవరి 1న సీఎం చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల అప్పగింత

# నారీశక్తి కి ప్రాతినిధ్యం..

- సత్తా చాటిన సైన్యం కవాతు
- వికసిత భారత్ ఇతివృత్తంగా ఢిల్లీలో గణతంత్ర వేడుకలు
- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇండోనేషియా అధ్యక్షుడు
- ఆకట్టుకున్న సాంస్కృతిక, నృత్యాలు, సైనిక ప్రదర్శనలు
- కనువిందు చేసినరాష్ట్రాల, శాఖల శకటాలు


2లో



## సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే
ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు
సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్


2లో

## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం...

- కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: పవన్ కల్యాణ్
- ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం ప్రదర్శన
- రాష్ట్రం గర్వించదగిన అంశం అంటూ పవన్ స్పందన




**జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు. మిగతాది 2లో...

## ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైనవ్యక్తినే గుర్తించాను : రఘురామ

గత ప్రభుత్వ హయాంలో సీఐడీ కస్టడీలో రఘురామకు చిత్రహింసలు
కామేపల్లి తులసిబాబుపై రఘురామ అనుమానం
గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్
రఘురామ ముందుకు తులసి, భారీ పర్సనాలిటీ ఉన్న కొందరు వ్యక్తులు
నిందితుడ్ని గుర్తించానన్న రఘురామ


2లో



## రాజ్ భవన్ లో ఎట్ హోం...

- హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...
- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హోం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవాడ రాజ్ భవన్ లో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు
మిగతాది 2లో...

# రాజ్ భవన్ లో ఎట్ హోం...

. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హోం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.







# ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు

మార్చడంతో... ప్రజలు అనుభవం కలిగిన, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచించే నేతల కూడిన కూటమిపై నమ్మకం ఉంచారు. దాని ఫలితమే 94 శాతం విజయంతో 175కి 164 స్థానాలను ఎన్డీయే కూటమికి లభించాయి. అదే సమయంలో... జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ తో... పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో ఓటమి అనేది లేకుండా అన్నింటినీ గెలుచుకుంది. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నాం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో... కేంద్రం సహాయసహకారాలతో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. 5 కోట్ల మంది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు పాతికేళ్ల భవిష్యత్తు అందించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై, కూటమి అంతర్గత విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించవద్దు, బహిరంగంగా చర్చించవద్దు. నేను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు, ఇక ముందు కూడా అలాంటి రాజకీయాలు చేయను. నాకు తెలిసింది కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని మనస్ఫూర్తిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి సమగ్రంగా చర్చించుకుందాం" అంటూ పవన్ కల్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు.

# త్వరలో పేదలకు గ్రామాల్లో 3సెంట్లు

## గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామని తెలిపారు. నిన్న ఆయన విజయవాడలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఫిబ్రవరి 1న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తేతలిలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు లబ్దిదారుల చేతికి ఇంటి తాళాలు అందిస్తారని చెప్పారు. అదే రోజు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. పీఎంఏవై కింద ఈ ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైనవ్యక్తినే గుర్తించాను

**జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబును పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. తులసిబాబును గుంటూరు కోర్టు మూడ్రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. అయితే, తులసిబాబు తానే తప్పు చేయలేదని చెబుతుండడంతో, నిందితుడ్ని గుర్తించేందుకు నేడు గుంటూరులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియకు రఘురామకృష్ణరాజు స్వయంగా హాజరయ్యారు. తన ముందు ప్రవేశపెట్టిన కొందరు వ్యక్తుల్లో ఆయన నిందితుడ్ని గుర్తించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ పూర్తయిందని వెల్లడించారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడ్ని గుర్తించానని తెలిపారు. ఈ పరేడ్ లో తన ముందు ఏడుగురిని ప్రవేశపెట్టారని, వారిలో... ఆ రోజు నా ఛాతీపై కూర్చున్న వ్యక్తిని గుర్తించానని రఘురామ స్పష్టం చేశారు. సుమారు గంటపాటు ఈ పరేడ్ జరిగిందని, న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చానని వివరించారు. సరైన వ్యక్తినే గుర్తించానని భావిస్తున్నానని చెప్పారు. "నేను గుర్తించిన వ్యక్తి (తులసిబాబు)చరిత్ర గుడివాడ వాళ్లకే కాదు, పక్కనున్న ప్రకాశం జిల్లా వాళ్లకు కూడా తెలుసు. అప్పట్లో సీఐడీ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ రూమ్ లోకి వెళ్లాలంటే ఎవరైనా పర్మిషన్ తీసుకుని వెళ్లాలి... కానీ, ఇతడు డైరెక్ట్ గా డోర్ తీసుకుని వెళ్లేవాడు! సునీల్ కుమార్ రూమ్ లోకి ఇతడు ఎంటరైతే, అప్పటికే లోపల ఎవరైనా ఆఫీసర్లు ఉంటే వారు బయటికి వచ్చేయాలి... ఇతను వెయిటింగ్ కూడా చేసేవాడు కాదు... అత్యంత ఆత్మీయుడని సీఐడీ ఆఫీసంతా అనుకోవడం, నాకు చెప్పడం జరిగింది. పైగా, ఇతడ్ని లీగల్ అడ్వైజర్ గా కూడా తీసుకున్నట్టు పేపర్లో కూడా వచ్చింది. అతడు దరఖాస్తు చేసుకున్నాడట... మరి సునీల్ కుమార్ ఇతడి క్వాలిఫికేషన్ చూశాడో, ఇతడి పర్సనాలిటీ నచ్చిందో కానీ సెలెక్ట్ చేశాడు" అని వివరించారు.
కాగా, తులసిబాబుతో పాటు అదే ఎత్తు, అదే బరువుతో ఉండే కొందరు వ్యక్తులను ఈ ఐడెంటిఫికేషన్ పరేడ్ లో రఘురామ ముందుకు తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. 2021లో తనను సీఐడీ అదుపులోకి తీసుకున్నప్పుడు, తన ఛాతీపై వంద కిలోలకు పైగా బరువున్న వ్యక్తి కూర్చున్నాడని కొందరు చెప్పారని, ఆ వ్యక్తిని తాను కామేపల్లి తులసిబాబు అని భావిస్తున్నానని రఘురామ పోలీసులకు తెలిపారు. తులసిబాబును గుర్తించేందుకు ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేయాలంటూ రఘురామ... ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు.

# ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం...

## కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: పవన్ కల్యాణ్

ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం కల్పించాలని, కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి... రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఇచ్చే జ్ఞాపికలలో ఏటికొప్పాక బొమ్మలను భాగం చేయడం జరిగింది. గతంలో ఈ బొమ్మల తయారీ కళలో నైపుణ్యం చాటినందుకు ఇద్దరు కళాకారులు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇవాళ ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటాన్ని రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించిడం కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

**టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే**

**ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు**

**సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్**



అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

# బ్రాండ్ ఏపీ తో పురోగతి వైపు..

ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.



# నారీశక్తికి ప్రాతినిధ్యం..



న్యూఢిల్లీ, జనవరి 26:
దేశ, విదేశాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో వికసిత్ భారత్ ఇతివృత్తంగా జరిగిన వేడుకలు దేశ సైనిక శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని చాటి చెప్పాయి. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియా ంతో ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత జాతీయజెండాను ఆవి ష్కరించి పరేడ్‌లో పాల్గొన్న త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.%వివిధ ప్రాంతాలకు చెందిన 5 వేల మంది జానపద కళాకారులు తొలిసారిగా వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే 45 రకాల నృత్యరీతులను ప్రదర్శించారు. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో 'జయతే జయ మహా భారతం' పేరిట ప్రదర్శించిన 11 నిమిషాల సాంస్కృతిక ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శకటం ఏటికొప్పాక చెక్క బొమ్మల తయారీని వివరించింది. యూపీ శకటం మహా కుంభ మేళా జరిగే విధానాన్ని ఆవిష్కరించింది. మొత్తం 31 శకటాలు మనగొప్పదనాన్ని చాటిచెప్పాయి.మన రక్షణ వ్యవస్థ పాటవాన్ని చాటే బ్రహ్మోస్, పినాక, ఆకాశ్ వంటి అత్యాధునిక క్షిపణులు, రాకెట్లను భారత సైన్యం ప్రదర్శించింది. భారత త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని ప్రదర్శించాయి.'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' థీమ్‌తో దీనిని తయారు చేశారు.చరిత్రలో తొలిసారిగా 100 మంది మహిళలు శంఖం, నాదస్వరం వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలతో పరేడ్ నిర్వహించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు పాల్గొన్నారు. డీఆర్‌డీవో నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళలు, ఆర్పీఎఫ్ బృందం పరేడ్‌లో పాల్గొన్నాయి. ట్కరాష్ట్రపతి ముర్ముకు వందనం సమర్పించిన తొలి మహిళా అధికారిగా కెప్టెన్ డింపిల్ సింగ్ భాటి ప్రపంచ రికార్డు నెలకొల్పారు.
ఇండోనేషియన్ అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో ఆదివారం ఢిల్లీలోని ఘనమైన కర్తవ్య పథ్‌లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకించారు. గడచిన ఏడు దశాబ్దాల్లో దేశంలో భారీ ఉత్సవానికి ఆయనతో పాటు కొంత మంది ప్రపంచ నేతలు హాజరయ్యారు. ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో తరువాత 75 ఏళ్లకు ఈ భారీ పరేడ్‌కు సుబియాంతో హాజరయ్యారు. సుకర్ణో 1950లో భారత తొలి గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సుబియాంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, కొంత మంది ఇతర ప్రముఖులతో పాటు దేశ రాజధానిలో కీలకమైన కర్తవ్య పథ్‌లో మహోన్నత మిలిటరీ పరేడ్‌ను, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు.
ఇండోనేషియా విదేశాంగ శాఖ మాజీ మంత్రి సుబియాంతో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాలుగవ ఇండోనేషియా అధ్యక్షుడు. ఆరుగురు క్యాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, అతిపెద్ద వాణిజ్య బృందంతో కలసి ఇండోనేషియా అధ్యక్షుడు నాలుగు రోజుల అధికార పర్యటనపై గురువారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు. ఇండోనేషియా నుంచి 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్నది. విదేశాల్లో ఒక జాతీయ దినోత్సవ పరేడ్‌లో ఒక ఇండోనేషియా బృందం పాల్గొనడం ఇదే ప్రథమం. భారత్‌కు బయలుదేరే ముందు జకార్తాలో ఇండోనేషియన్ మిలిటరీ బృందం రిహార్సల్స్‌లో సుబియాంతో ప్రత్యేక ఆసక్తి కనబరచినట్లు తెలుస్తోంది. సుబియాంతో శనివారం ప్రధాని మోడీతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు.ఉభయ దేశాల మధ్య రక్షణ సహకారం విస్తరణపై దృష్టితో ఆ చర్చలు సాగాయి. కాగా, పరేడ్‌లో భారత్ తన సైనిక పటిమను ప్రదర్శించింది. దిగ్గజ కవాతు బృందాలు, క్షిపణులు, దేశీయ ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించడమైంది. ప్రతి సంవత్సరం భారత్ తన గణతంత్ర దినోత్సవ వేడుకులు ప్రపంచ నేతలను ఆహ్వానిస్తుంటుంది. నిరుడు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథి కాగా, 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్ సిసి ఆ పరేడ్‌కు హాజరయ్యారు. కొవిడ్ 19 మహమ్మారి దృష్ట్యా 2021, 2022 సంవత్సరాల్లో గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథి ఎవరూ లేరు.

## .పంచలింగాల లో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు





కర్నూలు ప్రతినిధి జనవరి 26 రిపబ్లిక్ న్యూస్
ప్రతీ ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా , ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు.. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ని జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల, మండల పరిష్యత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాల మరియు గ్రామ సచివాలయంలో నిర్వహించిన 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.. వేడుకల్లో భాగంగా ఎం.పి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.. ఈ సంధర్భంగా స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసిన ఆయన.. స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధి కి పాటు పడాలని కోరారు.. ఇక గ్రామాభివృద్ధి తో పాటు పాఠశాలల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని ఎం.పి తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి అండగా ఎం.పి బస్తిపాటి నాగరాజు

### ...హతుడి కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేసిన ఎం.పి

**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరన్న భార్యకు అంగన్వాడీ ఉద్యోగం తో పాటు, పిల్లల చదువుల బాధ్యత తానే తీసుకుంటానన్న ఎం.పి నాగరాజు కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామంలో హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు అండగా నిలిచారు.. ఈరన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎం.పి , కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేశారు.. మృతుడి భార్యకి అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించడంతో పాటు , చదువుకుంటున్న ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత పూర్తిగా తానే తీసుకుంటానని భరోసానిచ్చారు... అనంతరం మీడియాతో మాట్లాడిన ఎం.పి నాగరాజు ఈరన్నను టిడిపి నాయకులే హత్య చేశారని వైకాపా నాయకులు ఆరోపిస్తున్నారని, హత్య పై పోలీసు విచారణ జరుగుతుందని, విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయాన్నారు.. చట్టం ఎవరికి చుట్టం





కాదని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు.. ఇక ఈరన్నను హత్య చేసిన ఏ పార్టీకి చెందిన వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. దాడులు, హత్యలకు పాల్పడితే సొంత పార్టీ నేతలైన సరే ఉపేక్షించేది లేదని సీ.ఎం చంద్రబాబు తెలిపారని, హత్యా రాజకీయాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదన్న ఎం.పి నాగరాజు రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేంద్రప్ప, కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీను, వెంకట రాముడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు.

**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కర్నూలులోఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా సెంట్రల్ పారా మిలటరీ ఎక్స్-సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు, కోడుమూరు తెదేపా ఇంచార్జి డి. విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సైన్నికులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా పారా మిలటరీ ఎక్స్ సర్వీస్ మెన్ ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే



దస్తగిరి, తెదేపా నేత విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. మాజీ సైన్నికుల సమస్యలు పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తానని ముఖ్య అతిథులు తెలిపారు. ఈసందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాల రంగయ్య మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కారం కోసం పదిసంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. ఇంటి స్థలాలు, సొంత ఇండ్లు ఉన్న మాజీ సైనికులకు పన్ను మినహాయింపు ఇవ్వాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని పోయామని తెలిపారు. ఆర్మీ,ఎయిర్ ఫోర్స్, నేవీ ఉద్యోగులకు అమలు అయ్యే సదుపాయాలు పారా మిలటరీ మాజీ సైన్నికులకు వర్తింపజేయాలని 2012 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందని ఈజీవో కొన్ని రాష్ట్రాల్లో అమలు అవుతుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను మనరాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.

## భారత రాజ్యాంగమా - మాకు ఎప్పుడు న్యాయం జరిగేను

**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇప్పటికీ భారత రాజ్యాంగం ప్రకారం సంచార దళిత పీడిత బేడ బుడగ జంగం కులాలకు, సమాన అవకాశాలు, కుల ఉనికి యొక్క ఔన్నత్యాన్ని గ్రహించడంలో, నిర్ధారించడంలో వాస్తవాలు ద్వారా న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం కావడం బాధ కలిగిస్తుంది. సముద్రంలో, ఆకాశంలో, అడవి జంతువుల ఉనికి నిర్ధారణలో,టెక్నాలజీలో ఎంతో ముందుకు పోతున్న, మన భారత దేశంలో, సంచార, పీడిత, వర్గాల ఉనికిలో న్యాయం చేయటంలో ఎందుకు వెనుకబడుతుంది.
కావున భారత రాజ్యాంగమా - మాకు ఎప్పుడు రాజ్యాంగంలోని ఫలాలు సమానంగా అందునో అనే ఆశయంతో ఎదురు చూస్తున్న, ఆ యొక్క కులాల వర్గాల ఆవేదం. తూర్పాటి మనోహర్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం.



## నారాయణ పాఠశాలలో రిపబ్లిక్ డే సంబరాలు







**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిస్ న్యూస్)**
76వ రిపబ్లిక్ దే వేడుకలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ అల్థాఫ్ అధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్కూల్ ఎ జి ఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకునిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యను వివరించారు. జాతి పునాదులైన సమానత్వము, స్వేచ్ఛ, న్యాయము సోదర భావం అనే నాలుగు స్తంబాలు మనదేశ భవిష్యత్తు ను మరింత ఉజ్వలంగా నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని యువతను కోరారు. ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలని, భారతదేశం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకుని వాటిని రక్షించాలని సూచించారు.
వేడుకల్లో భాగంగా భగత్ సింగ్ ,సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,సర్దార్ వల్లభాయ్ పటేల్ ,ఝాన్సీ లక్ష్మీబాయి, జవహర్ లాల్ నెహ్రూ వేష ధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ చాంప్స్ విభాగం విద్యార్థుల పిరమిడ్స్ విన్యాసం, దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. చివరిగా హ్యాండ్ రైటింగ్, వ్యాచారచన, ఫ్యాన్సీ డ్రెస్, రంగోలి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎ డి వేంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వ రి, రాధ పాల్గొన్నారు.

## కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు.

కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు మెడికల్ కళాశాల యందు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ %ఽ% కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. గణతంత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డా.వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక, కళాశాల అసోసియేట్ కౌన్సిలర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ విద్యార్థులు, యూజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. అనంతరం వివిధ అంశాలలో ప్రతిభ కనపరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు





కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన డాక్టర్లకు మరియు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎందరో అమరవీరులను మరియు వారి త్యాగాలను కృతజ్ఞతగా స్మరించుకున్నారు. ఆసుపత్రిలోని వైద్య అధ్యాపకులు డా.డి.చక్రవర్తి (జనరల్ సర్జరీ), డా.టి.కుముదా (అసోసియేట్ ప్రొఫెసర్, గైనిక్), డా.పుండరీకాక్షయ్య (అసిస్టెంట్ ప్రొఫెసర్ న్యూరో సర్జరీ), ఆసుపత్రి ఏడి, శ్రీ రమేష్ బాబు, మరియు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించినట్లు తెలిపారు.ఆస్పత్రిలో జరిగిన వివిధ అభివృద్ధి పనులుఆసుపత్రి పలు విభాగానికి డెవలప్మెంట్ చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఓపి 333 వెల్నెస్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఆసుపత్రిలోని ఈ డిజిటల్ ఓపి మరియు ఐపి సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఆసుపత్రిలో త్వరలో పెయిన్ బ్లాక్ రూమ్స్ అందుబాటులోకి వస్తాయని..ఆసుపత్రిలో అత్యాధునిక యంత్రాలతో సిటీ స్కానింగ్, ఎమ్మారై MRI , కేథలబ్ మిషిన్, న్యూ దయాగ్నస్టిక్ బ్లాక్ నుండి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు .ఆసుపత్రిలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగానికి అధునాతనమైన యంత్రాలతో త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని ఆసుపత్రిలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది అందరూ సేవలు మెరుగుపరచాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, CSRMO, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు డాక్టర్లు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## కర్నూలులో ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

### ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక చైర్మన్ టీజీ వెంకటేష్



కర్నూ లు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిష్ న్యూస్)
తమిళనాడు సినిమాలకు పుట్టినిల్లుగా ఉండేది...మద్రాస్ లో రాయలసీమ వాళ్లు పెద్ద,పెద్ద స్టూడియోలు నిర్మించి సినిమాలకు ప్రాణం పోశారు...కళలకు పుట్టినిల్లు రాయలసీమ...సినిమాలకు ఎక్కువగా ఫైనాన్స్ చేస్తున్నది మా రాయలసీమ వాసులు...కానీ సినిమా నిర్మాణం,చిత్రీకరణ ఇక్కడ జరగడం లేదు...ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ప్రాంతంలో సినిమా నిర్మాణం జరగడం లేదు...రాష్ట్రం విడిపోయాక కూడా సినిమా పరిశ్రమ హైదరాబాద్ లో ఉండిపోయింది...ఇక్కడి వారికి ప్రోత్సహించడానికి సినిమా పరిశ్రమ ఏపీలో ఏర్పాటు చేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం...నిబద్ధతతో ఈ ఫిల్మ్ ఛాంబర్ఆఫ్ కామర్స్ పనిచేస్తుంది...రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం,అనుమతులు కావాలన్నా మేము సహకరిస్తాం...

# రైతు, కార్మిక వ్యతిరేక మోడీ విధానాలను నిరసిస్తూ ట్రాక్టర్, వాహనాల భారీ ర్యాలీ

## అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ సాగిన ర్యాలీ, ధర్నా - రైతు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్.

కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )
కర్నూలు మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు, కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలపై రైతు కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. రిపబ్లిక్ డే పురస్కరించుకొని రైతు కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ట్రాక్టర్, వాహనాల ర్యాలీని చేపట్టాయి. ఈ ర్యాలీ అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాయి. రైతు సంఘాల నాయకులు ఏ కృష్ణ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు, ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఆనంద్ బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. నాగన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్ రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి చేతివృత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురు శేఖర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం ఏడాదిపాట సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధర రైతు రుణాలు మాఫీ, మోటార్లకు మీటర్లు రద్దు వంటి హామీని నిలబెట్టుకోవడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు అతివృష్టి అనావృష్టి వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారని వారి ప్రయోజనాల కోసం కాకుండా బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల కోసం మోడీ పని చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా







రైతులకు ఇచ్చిన హామీలను రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర అమలు చేయడం రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులు మాఫీ చేయడం రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాల ఉద్యమం విరమించుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను, సందర్భంగా 750 మంది (రైతులు )అమరులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, లకింపూర్ కేర్ ఘటనలో నలుగురు రైతులు మరణానికి కారణమైన నాటి హెూంశాఖ సహాయ మంత్రి కుమారుడు అసిస్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని, వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు వ్యవసాయ చట్టాలు ఉపసంహరించుకున్నప్పటికీ మరల దానిని దొడ్డిదారిన తీసుకొచ్చేటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు నుండి కార్మికులు అనేక రూపాల్లో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను వెట్టిచాకిరి చేయించి కార్పోరేట్ వ్యక్తులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా మేలుకొని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వెనకబడ్డ రాయలసీ ను విస్మరించి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులులను పూర్తిచేసి రాయలసీమను కరువు బారి నుండి శాశ్వతంగా కాపాడాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని దేశంలో ఆదానీ అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేసి దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి అంజి బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు మైనారిటీలపై దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని నివారించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని విమర్శించారు ఇప్పటికైనా కులాలు మతాల పేరుతో రాజకీయాలు చేయడం మానుకొని దేశాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ దేశంలో నూటికి 50 శాతం పైనే వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారికోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చట్టాలు తేలేదని గతంలో వామపక్షాలు ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2006లో ప్రారంభమైందని ప్రారంభించిన రోజు 60 వేల కోట్ల రూపాయల కేటాయించారని ఇప్పటికి 19 సంవత్సరాలైనా పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ను పెంచకుండా అదే నిధులను కొనసాగిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా 200 రోజులు పనులు 600 రూపాయలు వేతనం ఇచ్చి రాబోయే బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా రైతు కార్మిక సంఘం నాయకులు గోపాల్ మహిళా సంఘం నాయకులు రబియా సిఐటియు నాయకులు విజయ్ మై మధు ప్రభాకర్ నరసింహులు రాజశేఖర్ సాయిబాబా వెంకటేశ్వర్లు వి. సిఐటియు కర్నూలు మండల కార్యదర్శి హుస్సేనయ్య రైతు సంఘం నాయకులు జి ఆంజనేయులు యువజన సంఘం నాయకులు సురేషు ప్రకాష్, హరి అంజి రాము రైతు నాయకులు రంగస్వామి బుగ్గ రాముడు నాయకులు సుధాకర్ మధు మధుసూదన్ రామకృష్ణ దస్తగిరి షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం

## మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబ





కర్నూలు ప్రతినిధి జనవరి 26(రిపబ్లిక్ న్యూస్)
భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు పవిత్ర గ్రంథం లాంటిదని నగరపాలక మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, నగరపాలక కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు నివాళులర్పించారు. వేదికపై మేయర్, కమిషనర్, విభాగాధిపతులు ప్రసంగించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవ అందిస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు ఏ.వి. రమేష్ బాబు, మంజూర్ బాష, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడే మైదానంలో చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ప్రతినిధి జనవరి, 26 : (రిపబ్లిక్ న్యూస్)
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేయడంతో వారు చేసిన త్యాగాలను తలుచుకోవడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.
ఆదివారం జిల్లా పోలీస్ పరడే మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్రంలో పాలు పంచుకున్న స్వాతంత్ర సమరయోధుల వారసులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాలు పంచుకొని వారి జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల వారసులను సన్మానించుకోవడం మన భాద్యత అన్నారు

**సన్మానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల వివరాలు:**

1. గుర్రం జైపాల్ రెడ్డి s/o గుర్రం వెంకట్ రెడ్డి, కెవిఆర్ గార్డెన్, కర్నూలు
2. సర్దార్ బుచ్చిబాబు, s/o సర్దార్ నాగప్ప, నాగప్ప వీధి, కర్నూలు
3. . జి.సుబ్బమ్మ w/o జి.సత్య నారాయణ, కలే కరీం మస్జీద్ దగ్గర, కర్నూలు
4. ఎం.సి.ఎంకమ్మ, w/o ఎం.సి.శుభకర్, చిన్నా మార్కెట్, కర్నూలు.
5. ఎస్.డి.నాగేంద్ర ప్రసాద్, s/o ఎస్.డి.నారాయణ రావు, కర్నూలు టౌన్
6. డి.రాధాకృష్ణ మూర్తి, s/o డి.చెన్నయ్య, బాలాజీ నగర్, కర్నూలు.
7. ఎస్.ఐ.భాష బియబాని, s/oఎస్ఎంకే.బియాని, జర్నలిస్ట్ కాలనీ, కర్నూలు
8. కల్నల్ ఐఎస్.సయాద్, శిల్పా సింగపూర్ టౌన్ షిప్, కర్నూలులి
9. కథం తుక్క చంద్రకాంత్, s/o.తుక్కోజి రావు, బండిమెట్ల, కర్నూలు
10. వీరిని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఇంఛార్జి జిల్లా ఎస్పీ హుస్సేన్ పీరా దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు.




# నగర మేయర్‌క్యాంపు కార్యాలయం లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

కల్లూరుబీ ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)
76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, నగర మేయర్ బి.వై. రామయ్య, గణేష్ నగర్‌లోని తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీకాంత రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఇంస్పెక్టర్లు హుస్సేన్, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు




# కుంకనూరు జడ్.పి.హెచ్. హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు



దేవనకొండ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) :
కుంకునూరు గ్రామంలోని జడ్పీహెచ్ హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మరియు విద్య కమిటీ చైర్మన్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి వారిని ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి అతిథులను స్టేజ్ పైకి పిలిచి పూలమాలలు శాలువలతో సత్కరించి స్టేజ్ పైకి పిలవడం జరిగింది ఈ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని గురించి ప్రధాన ఉపాధ్యాయులు స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడడం జరిగింది భారత దేశం ప్రతియేటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని (రిపబ్లిక్ డే ) ఘనంగా నిర్వహిస్తోంది. ఈ రోజుకి ప్రతి భారతీయుడి హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే ఇది మన రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. స్వేచ్ఛా, ప్రజాస్వామ్య, సార్వభౌమ దేశం యొక్క ఆకాంక్షలు, ఆదర్శాలను పొందుపరిచిన రోజు. మన స్వాతంత్ర్యం కోసం ధైర్యంగా పోరాడిన మన పూర్వీకుల త్యాగాలు, పోరాటాలను గుర్తు చేసుకునే రోజు. స్వేచ్ఛా భారతావని నిర్మాణానికి సహకరించిన అసంఖ్యాక మహెూన్నత వీరులకు మనం కృతజ్ఞతలు తెలియజేసే రోజు.వలసదారుల పాలన నుంచి సార్వభౌమ గణతంత్రం వరకు ప్రయాణం అంత తేలికైనది కాదు. జనవరి 26, 1950న ఆమోదించబడిన భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన పత్రం మాత్రమే కాదు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనం. కుల, మత, లింగ భేదాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలా సమాజాన్ని నిర్మాణాన్ని నిర్దేశించిన రోజు.మన దేశ స్వతంత్రం కోసం ఎందరో వీరుల త్యాగపరమే మనం ఈరోజు ఈ విధంగా స్వేచ్ఛగా సమానత్వంగా కలిగి ఉన్నామని తెలియజేశారు కొందరు గొప్ప స్వతంత్ర సమరయోధుల గురించి కూడా కొన్ని మంచి విషయాలు తెలియజేశారు ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురించి గ్రామ సర్పంచు మరియు విద్యా కమిటీ చైర్మన్లు గ్రామ ప్రజలు కూడా పిల్లలకు గణతంత్ర దినోత్సవ గురించి ఎన్నో విషయాలు తెలియచేయడం జరిగింది ఈ



గణతంత్ర దినోత్సవ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆ స్కూల్ యొక్క ఉపాధ్యాయుడు యెహెూషువ పిల్లలకు స్టడీ మెటీరియల్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంచడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణ సాధించాలని కోరుకోవడం జరిగింది
ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులు ఈ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని గురించి చక్కగా వివరించడం జరిగింది ఈ గణతంత్ర దినోత్సవాన్ని గురించి విద్యార్థినీ విద్యార్థులు కూడా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయినీలు, గ్రామ సర్పంచ్, విద్య కమిటీ చైర్మన్లు, గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొని ఈ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి తెలియజేశారు

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు ప్రతినిధి జనవరి 26(రిపబ్లిక్ న్యూస్)**
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ తెలియజేశారు. ఈ రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినమని రాజ్యాంగ నిర్మాణ కమిటీ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చైర్మన్ భారత రాజ్యాంగాన్ని రచించారని, భారత రాజ్యాంగాన్ని నిర్మించడానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పట్టిందని, భారత రాజ్యాంగం 1950 జనవరి 26 వ తేదీన అమలులోకి వచ్చిందని భారతీయులకు స్వేచ్ఛా ఫలాలను అందించిన దేశనాయకులను స్మరించుకోవాలని ఆశయాలకు అనుగుణంగా శాంతి అహింసలకు కట్టుబడి సోదరభావంతో మెలగాలని ప్రతి భారతీయుడు దేశ నిర్మాణానికి కృషి చేయాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని ఈ రోజు 76 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలు బయలుదేరి స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు డీసీసీ అధ్యక్షులు పి మురళీకృష్ణ జాతీయ పతాకమును ఎగురవేసి జాతీయ గీతముతో వందన సమర్పణ గావించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న, ఓ బి సి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు బి బతుకన్న ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాజా హుస్సేన్, ఎన్ చంద్రశేఖర్, కురువ నాగశేషు, బి సుబ్రహ్మణ్యం, కే రాఘవేంద్ర రెడ్డి, అనంతరత్నం మాదిగ, ఈ లాజరస్, ఖాద్రిపాషా, రాజేంద్రప్రసాద్, ప్రతాపరెడ్డి, రమేష్ జయకుమార్, ఆర్ విక్టర్, అక్బర్, రంగస్వామి, ఐ ఎన్ టి సి నాయకులు ఆర్ ప్రతాప్, జేమ్స్, గోవిందు, ఆశీర్వాదం, మహిళా కాంగ్రెస్ లలిత, మల్లేశ్వరి శ్రీలత ఎల్లమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

### పాములపాడు మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**పాములపాడు జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం దగ్గర డిటి- పఠాన్ బాబు, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ- కే.సురేష్ బాబు, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ- సరోజినీ వర్జినియా, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, వేంపెంట గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ వై.మాణిక్యమ్మ, గ్రంథాలయం దగ్గర లైబ్రేరియన్-సి.వి.కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల దగ్గర కాంపౌండర్- డి.మహబూబ్ బాష లు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, ప్రభుత్వ-ప్రైవేటు కాలేజీల, పాఠశాలల దగ్గర జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల గురించి, జాతీయ సమైక్యత గురించి,









దేశభక్తి గురించి విద్యార్థిని, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల కో ఆప్షన్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలీ, తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ- డి.ఖాజాబీ, ఆర్ఎస్ డిటి- సుప్రియ, వీఆర్వోలు ఎస్.బి.కలిముల్లా, ఎస్.మక్బుల్ హుస్సేన్, ఎన్.వెంకటేశ్వర్లు, డి. మహబూబ్ బాషా, జి.శ్రీనివాసులు జి.శంకర్ రెడ్డి, శివన్న,రాముడు, పోలీస్ కానిస్టేబుల్ ఖాజా, రసూల్, టావేశ్వరుడు, వేంపెంట గ్రామ నాయకులు ఎంపిటిసి- బోనాల నాగ లచ్చుమ్మ, జేవి.లక్ష్మీకాంత్ రెడ్డి, కంభం.మోహన్ గౌడ్, గంటా.రమేష్, వార్డ్ మెంబర్ ఆదిరెడ్డి, నెమలి రమణారెడ్డి, వార్డ్ మెంబర్ లెనిన్ బాబు, వై.దానమయ్య, ఏసేపు, వార్డ్ మెంబర్ బోనాల భాస్కర్, గోపాల ఆచారి, చంద్రశేఖర్ గౌడ్, ఎర్రసాని వెంకటేశ్వర్లు, ఫోటోగ్రాఫ్ శేఖర్, శంకర్, రాములు నాయక్, ఫ్రాంచెస్ జనార్ధన్ నాయక్, మంగలి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది హరిత రాయబారులు, అంగన్వాడి వర్కర్స్, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రభుత్వ-ప్రైవేటు కాలేజీల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగోడు లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

### అంబేద్కర్ ఆశయసాధనకోసం పాటుపడుదాం.. :సర్పంచ్.




వెలుగోడు జనవరి 26 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ,డిగ్రీ కళాశాల, కెనరా, ఎస్బిఐ, కో-ఆపరేటివ్ బ్యాంక్. ఆంధ్ర ప్రగతి బ్యాంక్ సింగల్ విండో , కా ర్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పాఠశాలల విద్యార్థులు కొత్త దుస్తులను ధరించి, జాతీయ జెండాను చేతబట్టి ఉత్సాహంగా తమ తమ పాఠశాలలకు చేరుకున్నారు. ఆయా పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను పాఠశాల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ పోలీసు లచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడో మధుసూదన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విష్ణు నారాయణ జాతీయ జెండానుఆవిష్కరించారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి సుంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు సి ఎస్ ఐ సి చర్చిలో పాస్టర్ మైకల్ శ్యాం సుందర్, జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ హెగ్డే, లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ ఇమ్మానియేల్, బృందావనం పాఠశాలలో కరస్పాండెంట్ ఫయాజ్ అలీ ఖాన్,జిబిఎం పాఠశాలలో కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, శిశుమందిర్ పాఠశాలలో మరియు సిరాజుల్ ఉలూమ్ అరబిక్ మద్రసాలో తాసిల్దార్ శ్రీనివాస గౌడ్ ,తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెచ్ఎం అతావుల భాష గాంధీ విగ్రహం వద్ద టిడిపి సీనియర్ నాయకులు అమీర్ హంజా, జనసేన పార్టీ నాయకులు శాలు భాష, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్ ఖాన్, గాంధీనగర్ యూత్ నాయకులు భాస్కర్ గౌడ్, ఎస్ డి పి ఏ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ,విద్యుత్ కార్యాలయంలో ఏ రవీంద్ర నాయక్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులచే నిర్వహించబడిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల జైపాల్ ,ఎంపీపీ లాలం రమేష్, ఎంపీటీసీ చికెన్ బాబు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ఆస్తులను, ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్రాన్ని ఇచ్చారన్నారు. ఇక మన దేశం అన్ని రంగాలలో, అన్ని విధాలుగా రాణించేలా, అందరికీ విద్యా, ఉపాధి, ఆరోగ్యం , అందరికీ సమన్యాయం, సమాన హక్కులు, అందరికీ స్వేచ్ఛ, అన్ని వర్గాల వారికి రాజకీయ ఫలాలు అందే విధంగా బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.రాజ్యాంగాన్ని అమలు చేయడమే కాకుండా, అమలు అయ్యేలా చూడడం, కృషి కృషి చేయడం, మనందరి బాధ్యత అన్నారు .

# మృతుడి కుటుంబాలకు 5 లక్షల చెక్కులను అందజేసిన

### మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ హరిప్రసాద్



కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిష్ న్యూస్) ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రమాదవశాత్తు మరణించిన పాణ్యం, బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన క్రియాశీలక కార్యకర్తల కుటుంబానికి 5 లక్షల చొప్పున ఆదివారం జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ హరిప్రసాద్ గారు అందజేశారు. మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్తకి ఈ ప్రమాద బీమా వర్తిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు పాల్గొన్నారుద

## యోగాలో అవినాష్ శెట్టికి ఉత్తమసేవా ప్రశంస పత్రం

### - అందించిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష



కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) యోగా మాస్టర్ అవినాష్ శెట్టికి ఉత్తమ ప్రశంసా పత్రం దక్కింది. ఆదివారం కర్నూలు పెరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అవినాష్కు ప్రశంసా పత్రం అందించారు. 2012లో జిల్లాలో యోగ శిక్షణా శిబిరాలు నిర్వహణను ఆయన ప్రారంభించారు. 12 సంవత్సరాలుగా యోగా రంగంలో ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించింది. వందలాది మందికి యోగాలో శిక్షణ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో 100 మంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 8 మంది అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కరోనా సమయంలో వ్యాధి బారిన పడ్డ వారికి యోగా ద్వారా ట్రీట్మెంట్ ఇవ్వడంలో అవినాష్ శెట్టి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం జాతీయ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో యోకు మరింత ఆదరణ తీసుకువచ్చేందుకు కృషి, చేస్తానని ఈ సందర్భంగా అవినాష్ శెట్టి చెప్పారు.

## రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్




కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షల బందోబస్తు విధులలో పోలీసు అధికారులు ఉన్న కారణంగా సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము" రద్దు చేసినట్లు కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" కు రావద్దని కర్నూల్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తెలిపారు .

# ఉత్తమ సేవ అవార్డు అందుకున్న పాణ్యం ఎస్,ఐ నరేంద్రకుమార్ రెడ్డి



పాణ్యం, జనవరి,26 రిపబ్లిక్ న్యూస్, పాణ్యం,76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా విది నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పాణ్యం మండల ఎస్ ఐ నరేంద్రకుమార్ రెడ్డి కి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంశ పత్రాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గానియా, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా,అందజేశారు

# సిరాక్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) స్థానిక కర్నూల్ నగరంలోని పాతబస్తీ నగరంలోని సిరాక్ పాఠశాల విద్యార్థులు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజీర ఖతూన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరాక్ పాఠశాల అధినేత జి.ఎం.డి ఇబ్రహీం జాతీయ పతాకాన్ని ఎగరవేశారు మొదటగా విద్యార్థులు అందరూ కలిసి ర్యాలీ చేస్తూ పిరమిడ్స్ వేస్తూ కల్చరల్ యాక్టివిటీ చేస్తూ అంబేద్కర్ సర్కిల్ నుండి కొండారెడ్డి బురుజు మీదుగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ మీదుగా మించిన బజార్ గడియారం హాస్పిటల్ వాసవి కాలేజ్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపం పెద్ద మార్కెట్ మీదుగా ర్యాలీని నిర్వహించారు అలాగే ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గణతంత్ర దినోత్సవం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయింది అని 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి . భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని అన్నారు. ఈరోజు ప్రాముఖ్యత స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లౌకికవాదం అన్నీ కలగలసిన భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని తెలిపారు. భారతీయులందరూ సమానులే అన్ని కులాలకు మతాలకు అతీతంగా భారతదేశ ప్రజలందరూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. విద్యార్థులందరూ ఐక్యతతో కలిసి సమాజాన్ని బాగుపరచాలని సమాజంలో నీకంటూ గౌరవం మర్యాద ఉండాలని క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముమ్ముందు మీ జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నంద్యాల జనవరి 26( రిపబ్లిక్ న్యూస్) :** 76వ భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, ఆదివారం కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి, కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి, క్రీడల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి అన్ని సంస్థలు తమ కృషిని కొనసాగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. పి. వి. రమణయ్య, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, కార్యదర్శి చలపతి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, రామయ్య, సరేలే కార్యదర్శి ఆలా మధు, దివ్యాంగులు, కళారాధన సభ్యులు పాల్గొన్నారు.

## 76 వ గణతంత్ర వేడుకలో సాంస్కృత ప్రదర్శనలో మొదటి బహుమతి శాంతినికేతన్ సిబిఎస్ స్కూల్



నంద్యాల జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ ): గవర్నమెంట్ డిగ్రీ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ నందు జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో సంస్కృతిక ప్రదర్శన లో ప్రథమ బహుమతి పొందిన శ్రీ శాంతివికేతన్ సిబిఎస్ స్కూల్ వారు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ బి.రాజకుమారి గణయా మరియు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్,ఎస్డిపిఓ ఎం. జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ చేతుల మీదుగా శాంతినికేత అధినేత సుధాకర్ మరియు వారి యొక్క యాజమాన్యం విద్యార్థులు బహుమతి అందుకున్నారు .సుమారు 200 మంది విద్యార్థులతో సంస్కృతక కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ శాంతినికేతన్ అధినేత సుధాకర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ మరియు వివిధ శాఖ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉపసంచాలకులు కె.జయమ్మ .కార్యక్రమంలో పాల్గొన్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

నంద్యాల జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) :జాతీయ పతాకాన్ని ఎగురవేసిన నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూనేడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలు అర్పించడం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని అనంతరం సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా 1950 జనవరి 26వ తేదీన భారతదేశం రిపబ్లిక్ గా ఏర్పాటు కావడం జరిగిందని తద్వారా ప్రతి ఒక్కరికి ఆడ మగ బేధం లేకుండా పౌరుడుకి రాజకీయ,ఆర్థిక ,సామాజిక సమానత్వం పొందుకొనేందుకు అవకాశం లభించింది. ప్రజలందరినీ సమానంగా గౌరవించాలి. పోలీస్ డిపార్ట్మెంట్ వద్దకు ప్రజలు ఎవరు వచ్చినా వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి చట్ట ప్రకారం న్యాయం న్యాయం జరుగుతుంది అనే నమ్మకాన్ని కల్పించాలి. పోలీస్ ఉద్యోగం అనేది ఎంతో గౌరవప్రదమైనదని బాధ్యతలతో కూడుకున్నదని కావున ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో రాసి లేకుండా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, జిల్లా పరిపాలన విభాగం మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి



కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల శకటాల్లో విద్యాశాఖకు చెందిన శకటానికి మొదటి స్థానం లభించింది. వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన ఈ శకటం జిల్లా స్థాయిలో హాజరైన అధికారులందరినీ ఆకర్షించింది. విద్యా శాఖలో చేస్తున్నటువంటి నూతన ప్రయోగాలకు శ్రీకారం చుడుతూ ఏర్పాటుచేసిన శకటం లో డిజిటల్ ల్యాబ్, వి. లెర్న్ తదితర ప్రత్యేక అంశాలతో ప్రదర్శితం అవుతుండగా అందులో విద్యార్థులు ముందుగా నిల్చుని, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ స్లోగన్లతో నడుస్తూ పూలతో వెళ్లడం లాంటి వైవిధ్యభరితంగా సిద్ధం చేయడంతో ఈ శకటం అందరూ విద్యాశాఖ కృషిని ప్రత్యేకంగా ప్రశంసలందుకున్నది. అలాగే ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని విభిన్న రీతిలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్రను, స్వాతంత్ర ఉద్యమ ప్రస్థానాన్ని వివరిస్తూ నాటకీయంగా విద్యార్థులు ప్రదర్శించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇప్పటివరకు జరిగిన అన్ని ఉత్సవాల కంటే ఈ ఏడాది భారీగా విద్యార్థులు పాల్గొనడం, అలాగే శుద్ధిగా తమ ప్రదర్శనను చేసి అందరి మన్ననలు పొందడంతో విద్యాధికారులు చేస్తున్న కృషిని పొగడకుండా ఉండలేకపోయారు. ఆద్యంతము విద్యార్థుల ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు తిలకిస్తున్న అధికారులు, హాజరైన ప్రముఖులు కరతాళ ధ్వనులతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష విద్యాశాఖ అధికారుల సమిష్టి కృషి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమైక్యతాతత్వమే విజయానికి కారణమంటూ జిల్లా విద్యాధికారి కితాబు ఇవ్వడం విద్యాశాఖ హుందాతనాన్ని పెంచింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో మార్గదర్శకత్వంలో చేస్తున్న ఈ ప్రయత్నాలు సత్ఫలితాలు దిశగా ప్రయాణిస్తున్న సందర్భంలో విద్యాశాఖకు మరింత బలాన్ని ఇచ్చింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా అపార్ నమోదులో కనీ విని ఎరుగనిరీతిలో నాలుగు లక్షల 41 వేల మంది పైచిలుకు విద్యార్థులను నమోదు చేయించిన కర్నూలు విద్యాశాఖ అధికారులు, దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చ లో జాతీయస్థాయిలో రెండవ స్థానాన్ని ఆక్రమించి కర్నూలు విద్యాశాఖ విజయపతాకాన్ని ఎగురవేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్లోనూ తొలి 5 స్థానాల్లో ఏ గ్రేడ్ ను సాధించి కర్నూలు విద్యాశాఖ చరిత్ర సృష్టించింది. ఇంతటి ఘనవిజయాలను పొందుతున్న విద్యాశాఖ అందరి సమన్వయంతో సమిష్టి తత్వంతో సమైక్యత భావంతో నిశ్శబ్ద విజయాలను సాధించడం పట్ల ఇతర శాఖల అధికారులు ప్రజలు అచ్చెరువు నొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ మాట్లాడుతూ పొగడ్తలకు పొంగిపోకుండా, విమర్శలకు కృంగి పోకుండా రాబోయే 10వ తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని కోరుకుంటున్నాను అని ఇది సమిష్టి విజయంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలోనే ఉత్తమ అధికారిగా జిల్లా విద్యాధికారి ప్రశంస పత్రం అందుకోవడం గమనార్హం.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం – హక్కులను కాపాడుకుందాం

## అంటూ కర్నూల్లో సిపిఎం ఎర్ర చొక్కాల కవాతు






కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) భారత గణతంత్ర డైమండ్ ఉత్సవాలను ముగించుకొని 76వ రిపబ్లిక్ వేడుకలకు వెళుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ నుండి రాజ్ విహార్, పెద్ద పార్కు, పాత కంట్రోల్ రూమ్, కొండారెడ్డి బురుజు మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దాకా సిపిఎం గా జాతీయ జెండాలను చేతపట్టుకొని భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం.. హక్కులను కాపాడుకుంటాం, అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామంటూ పెద్దపెట్టున నినదిస్తూ ఎర్ర చొక్కాల కవాతు నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు భారత రాజ్యాంగ పీఠికను చదివి అందరి చేత ప్రమాణం చేయించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి మాట్లాడుతూ భారత పార్లమెంట్లో రాజ్యాంగ డైమండ్ ఉత్సవాల సందర్భంగా పాలక ప్రతిపక్షాల ప్రత్యేక చర్చ లో భాగంగా రాజ్యాంగం పైన మాట్లాడుతూ అంబేద్కర్ను కొనియాడడం పట్ల అసహనం చెందిన హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ను కించపరుస్తూ వ్యంగంగా మాట్లాడడం యావత్తు దేశాన్ని ప్రపంచం ముందు తలదించుకునేలా చేసిందన్నారు. దానిపై పార్లమెంటు సభ్యులు నిరసన చేయడాన్ని సహితం అడ్డుకుంటూ, జరిగిన తోపులాటను అంబేద్కర్ ను తామన్న మాటలనుండి తోసిపుచ్చుకోవడానికి ఉపయోగించుకుందన్నారు. లౌకిక భారతాన్ని మత చిచ్చులతో రగల్చి, ప్రజలను కష్టాల్లోకి నెట్టి అభద్రతాభావంలో ముంచి పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడంతోపాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రజలందరికీ అందేలాగా మరింత ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నారాయణ, రాముడు, అంజిబాబు, ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు గురు శేఖర్, నగేష్, విజయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా, సుధాకరప్ప, నరసింహులు, ప్రభాకర్, షరీఫ్, రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, జిల్లా నాయకులు రాఘవేంద్ర, అబ్దుల్లా, రంగప్ప, కృష్ణ, షేక్షావలి, ఎల్లా గువేరా, నగర నాయకులు చక్రపాణి, భాస్కర్, శంకర్, సోమేశ్వరి మరో 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డివిఆర్ సాయి గోపాల్.





కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల క్లస్టర్ యూనివర్సిటీ లీడ్ కళాశాల అని తెలియజేశారు.భారతీయులు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూ, వివిధ కంపెనీల సీఈఓలుగా మారుతున్నారని అన్నారు. భారత ప్రధానమంత్రి దేశాన్ని డిజిటల్ అభివృద్ధి మరియు సామాజిక ఆర్థికాభివృద్ధి దృష్టిలో అత్యుత్తమ దేశంగా మార్చారని, విద్యార్థులకు లాభదాయకమైన వివిధ యోజనాలను (ప్రణాళికలను) ప్రారంభించారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ కృషిని గుర్తుచేశారు.భారతదేశం మేధో సంపత్తిలో 6వ స్థానంలో ఉండి, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్లో మంచి ర్యాంక్లో ఉందని, మా రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వర్ణ ఆంధ్ర – 2047 ప్రణాళికతో గర్వపడుతుందని, త్వరలో దేశంలో సుఖసంతోష పూర్ణ మరియు సంపన్న రాష్ట్రంగా మారతామని అన్నారు.జాతీయ విద్యా విధానం 2020 ద్వారా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి, నైపుణ్యవృద్ధి మరియు ఉపాధి నైపుణ్యాల కార్యక్రమాలను త్వరలో ప్రారంభించే అవకాశం లభిస్తుందని అన్నారు.క్లస్టర్ విశ్వవిద్యాలయం కర్నూలు రాష్ట్రంలో ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా రూపొందనుందని అన్నారుఅత్యుత్తమ ఉపాధ్యాయ అవార్డులను, సదస్సులు, ఇతర సంస్థలతో జరిగిన ఒప్పందాలు, పరిశోధనా ప్రాజెక్టులు, వర్క్షాపులు మొదలైన వాటిని కలిగిన కళాశాల అధ్యాపకులకు వైస్ ఛాన్సలర్ గారు అభినందనలు తెలియజేశారు.వివిధ పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించచారు.ఈ కార్యక్రమంలో ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు రిజిస్ట్రార్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.ఎస్ సుబ్రహ్మణ్య కుమార్, ఎన్ సి సి ఎన్ ఎస్ ఎస్ స్పోర్ట్స్ విభాగాల అధ్యాపకులు ఇతర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలు సమస్యలకు పరిష్కార మార్గం...

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ : కార్మిక వర్గంతా ఐక్యంగా తమ సమస్యలపై ఉద్యమించాలి- బి.వీరశేఖర్**



దేవనకొండ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) : ఆదివారం నాడు దేవనకొండ మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఐటియు జెండా ఆవిష్కరణ సందర్భంగా అరుణ పతాకాన్ని సీఐ టియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.ఎస్ రాధాకృష్ణ బి వీరశేఖర్ లు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని కార్పొరేట్ల సేవలో ప్రభుత్వాలు తరిస్తూ కార్మికులకు ,రైతులకు అన్యాయం చేస్తున్నాయని వారి విమర్శించారు దేశ రాజధానిలో గిట్టుబాటు ధర, సరైన మార్కెట్ సౌకర్యం పై పోరాడుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ రైతుల పట్ల తమ పక్షపాత వైఖరిని బయట పెడుతున్నారని విమర్శించారు కార్పొరేట్ అధిపతులకు వేలకోట్ల రూపాయల రుణమాఫీ చేస్తూ రైతుల పై వేల రూపాయలు భారాలు వేస్తూ అప్పుల పాలు చేస్తున్నారని విమర్శించారు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై ప్రభుత్వాల కన్ను పడిందని ప్రాదమిక హక్కులు కూడా లేకుండా కార్మికులను నట్టేట ముంచాలని కుట్ర జరుగుతుందని విమర్శించారు రవాణా రంగంలో చట్టాల సవరణ దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు తీసుకురావాలని తద్వారా పేదరికంతో డిగ్రీలు చదివిన యువకులకు కూడా ఈ రంగంలో పనిచేస్తున్నారని వారికి అసరగా ఉండేందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు కొత్త చట్టాల వలన ఈ రంగం మరింత కుదించకపోయే అవకాశం ఉందని ప్రభుత్వం పారదర్శకతతో చట్టాలు చేయాలని పేర్కొన్నారు ఈ నేపథ్యంలోనే ప్రభుత్వాల కార్పొరేట్ సంస్థల దాడి నుండి కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పేరుకు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి ,వెంకటేశు,తిప్పన్న,గోపాల్,పాండు,విశ్వనాత్, మస్తాన్, సిఐటియు మండల అధ్యక్షులు పాండు, ఉపాధ్యక్షులు ఇనాయతుల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యూసుఫ్ భాష సిఐటియు మండల నాయకులు రమేష్, బలరాముడు, రాముడు, రంగడు, సుధాకర్, రవీంద్ర, రవాణా రంగ కార్మికుల సుభాన్ ,మహబూబ్ బాషా

## పద్మశ్రీ గ్రహీత కృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు





దేవనకొండ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) : ఉద్యమాలే జీవితంగా మాదిగల కోసం 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం దేవనకొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ..అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం....సామాజిక సమస్యలపై అవిశ్రాంత యుద్ధం..... మూడు దశాబ్దాల కృషికి ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఒక జాతికి దక్కిన.
ఇవన్నీ ఒక్కడిగా నిలిచి పోరాడిన మందకృష్ణ మాదిగ జీవితం ఎందరికో ఆదర్శమన్నారు.
ప్రజాసేవకు పద్మశ్రీ...నలభై ఏళ్ల ప్రజా జీవితం -ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత.. మందకృష్ణ మాదిగ ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త...
వికలాంగుల పెన్షన్ల ప్రదాత...వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలుగు రాష్ట్రాల అమరుల కుటుంబాల భరోసై..తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై..ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ అన్న గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు...
ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన శ్రీ మంద కృష్ణ మాదిగ ని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి మరోసారి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కార్యదర్శి పొట్లపాడు సుధాకర్ మాదిగ, మండల ప్రధాన అధ్యక్షు పొట్లన్నగారి వెంకట్ రాముడు మాదిగ, గౌరవ అధ్యక్షులు బంగి వీరభద్రి మాదిగ, ముత్యాల రాముడు మాదిగ, పరశురాముడు మాదిగ, బలరాముడు మాదిగ, బాలు మాదిగ, సుదర్శన్ మాదిగ, రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న
### ఎస్,ఐ జగన్ మోహన్ హెడ్ కానిస్టేబుల్ నరసింహులు



కలెక్టర్ రాజకుమారి ఘనియా, ఎస్పి అది రాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్నీ అందుకుంటున్న ఎస్సై జగన్మోహన్



ప్రశంస పత్రం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ నరసింహులు

బండి ఆత్మకూరు, జనవరి,26 (రిపబ్లిక్ న్యూస్) :- గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన బండి ఆత్మకూరు మండల ఎస్ ఐ జగన్ మోహన్ కి ఉత్తమ సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయిలో అధికారులు ప్రశంశ పత్రాన్ని అందజేశారు. ఆదివారం నంద్యాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గానియా, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు ఉత్తమ సేవలో అందించిన అధికారులకు ప్రశంసా పాత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా ఎస్సై జగన్మోహన్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. దీంతో మండలంలోని ప్రజా ప్రతినిధులు సహచర ఉద్యోగులు వివిధ శాఖల అధికారులు వారికి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



బండి ఆత్మకూరు, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):- బండి ఆత్మకూరు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దస్తగిరి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జగన్మోహన్ లు జాతీయ జెండా ఆవిష్కరించారు. వీటితోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాఘవేంద్ర హై స్కూల్ లో కరస్పాండెంట్ బిజ్జం వెంకటసుబ్బారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా నిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొజిషన్ సర్టిఫికెట్ల మంజూరుకు....
# ఆ ఎమ్మార్వో కు లంచం ఇవ్వాల్సిందే...!



### లంచం తీసుకుంటూ దొరికిపోయిన దేవనకొండ తహసిల్దార్
### వీడియో విజువల్స్ చూసి మండిపడిన
### లోకసత్తా పార్టీ నాయకులు రామదాసు గౌడ్




**దేవనకొండ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) :** కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్వో లంచాలకు అలవాటు పడి ఇళ్ల పొజిషన్ సర్టిఫికెట్ల మంజూరు చేయటానికి లంచం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో కానీ గ్రామ సచివాలయంలో గాని బాధితులు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ సర్టిఫికెట్ల విచారణ నిమిత్తం ఎమ్మార్వో లాగిన్ కు చేరుతాయి. లంచం ఇచ్చిన బాధితులు సర్టిఫికెట్లకు మాత్రమే తన లాగిన్ నుండి అప్రూవల్ ఇస్తూ మిగతా వారిని కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి గురి అయిన బాధితుడు లంచం ఇస్తూ రహస్యంగా తీసిన వీడియో విజువల్స్ చూసిన లోకసత్తా పార్టీ నాయకులు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ల పథకంలో భాగంగా పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాల్సిన తహసిల్దారే రోజుల తరబడి తిప్పుకుంటూ సర్టిఫికెట్లను మంజూరు చేయకుండా వ్యవహరించి లంచాలకు పాల్పడటం చాలా దుర్మార్గమైన చర్యాని లోక్ సత్తా పార్టీ ఆదోని డివిజన్ కన్వీనర్ దేవనకొండ శేఖర్ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఈ రామదాసు గౌడ్ మండిపడ్డారు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించిన దేవనకొండ తహసిల్దార్ ను సస్పెండ్ చేయాలని వారు అన్నారు జరిగిన విషయాన్ని బాధితులతో కలిసి ఆదివారం లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి నాయకత్వం ప్రజలను సంతృప్తి పరుచుట లేదని దీనికి నిదర్శనమే కొంతమంది అధికారులు అవినీతి బాట పట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు స్థలం ఉండటం మీ విచారణలో తేలితే ఇంటి పన్ను పట్టా కావాలని ఆంక్షలు విధించకుండా ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని జరిగిన విషయాన్ని ఆర్డీవో కలెక్టర్ మంత్రి లోకేష్ గారి దృష్టికి తమ పార్టీ పెద్దల ద్వారా తీసుకెళుతున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కిషోర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నంద్యాల జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్) : 76 వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ పాల్గొన్నారుఈ కార్యక్రమం సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు
భారతదేశం లో గణ తంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకుంటున్నాం.1950 జనవరి 26 లో భారత ప్రభుత్వ చట్టాని కి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలన కు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ సభలో1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు.భారతదేశానికి సంబంధించిన రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ. ప్రాథమిక విధులను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేద్దాం. రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన దేవుడిగా మనమందరము ప్రతి నిత్యము వారిని పూజించుకోవాలి ప్రధానమంత్రి మోడీ గారు సవిధానాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ రాజ్యాంగం వల్లనే ప్రధానమంత్రిని కాగలిగాను అని వారు మర్చిపోకూడదు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు, చబోలి సలాం , అహ్మద్ హుస్సేన్, భాష తదితరులు పాల్గొని జయప్రదం చేశారు

# వాడవాడలా గణతంత్ర దినోత్సవం వేడుకలు













మహానంది, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్): మహానంది మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 140 ప్లేట్లు, 140 గ్లాసులు పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి, తిమ్మాపురం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ దౌలా, మహానంది పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామ్మోహన్ రెడ్డి, మహానంది దేవస్థాన కార్యాలయంలో ఏఈఓ మధు, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం అంబమ్మ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. మాతృభూమి కోసం తమ ధన, మాన, ప్రాణాలను లెక్కచేయకుండా త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు వందనాలు సమర్పించారు. వారు చేసిన త్యాగాలను కొనియాడారు. మహానంది గ్రామ సచివాలయం వద్ద మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, టీడీపీ నాయకులు పాశం రాజ, సుదర్శన్ రెడ్డి, కుంచపు రమణ, రామచంద్రుడు,తదితరులు పాల్గొన్నారు.









## మనదే ఇదంతా..
## రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు.టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

## హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు
## సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర . తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



## హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

### హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## అఖండ 2 నుంచి ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?

అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ లో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది.బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.



## 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com